# శుభవాస్తు

**సురేష్ సిద్ధాంతి, సెల్ : 98481 14778**
**www.subhavaastu.com**
**దానరి మునిదాను,**
**పాతాళ గంగ రోడ్డు, శ్రీశైలం, కర్నూల్ జిల్లా.**

నూతన సంవత్సర శుభాకాంక్షలు. కొత్త సంవత్సరము అంతయూ మీరు కోరుకున్న విధంగా జరిగి సుఖ శాంతులతో మనశ్శాంతితో భోగ భాగ్యాలతో మీరు, మీ కుటుంబము ఆనందంగా గడపాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. మీకు తెలుసు గత 5 సంవత్సరాలుగా నేను క్యాలెండర్ రాస్తున్న విషయము. వాస్తు శాస్త్రంపై ప్రజలకు అవగాహన కలగడము చాలా ముఖ్యము. తద్వారా అనేక సమస్యల నుంచి మనము బయట పడే అవకాశము చాలా వుంది. క్యాలెండర్ ద్వారా మాత్రమే కాకుండా నేను వాస్తు శాస్త్రంపై పరిశోధనలను ఎన్నో కావించి 14 పుస్తకాలను ప్రజలకు అందించడము జరిగినది. ఇందులో **శుభవాస్తు మరియు వీధిపోట్లు** పుస్తకాలు ఊహించిన దాని కన్నా ఎన్నో రెట్లు అమ్ముడు పోయాయి. మిగిలిన పుస్తకాలన్నియూ పూర్తీ సంతృప్తి కరమైన ఫలితాలను ఒసంగాయి. పుస్తకములు కావలసిన వారు మరియు నాచే మీ గృహాన్ని పరిశీలింప చేయించుకోవాలనుకుంటే నా సెల్ నెంబర్ : 98481 14778 కు ఫోన్ చేయవచ్చును. నాకు స్వంత వెబ్‌సైట్ కూడా కలదు **www.subhavaastu.com.** ముందుగా వాస్తు దోషాలు ఎలాంటివో తెలుసుకుందాము. అప్పులు చేయడం, అప్పులు అధికం కావడం, అప్పులు తీర్చడం కోసమై కొత్త అప్పులు చేయడం, జీవిత పర్యంతము సంపాదన చేసినా తీరని అప్పులు, క్రుంగిపోవడాలు, ఆత్మహత్యలు, ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించడం, టెన్షన్లు, మానసిక క్షోభ, తీరని వ్యధ, గలాటాలు, కొట్లాటలు, కుటుంబంలో బేజారెత్తించే కలహాలు, భార్యాభర్తల జగడములు, పిల్లలకు విద్య సరిగా రాకపోవడం, పిల్లలు ఎదగకపోవడం, పిల్లలు పుట్టక పోవడం, మరణించడం లేదా అంగవైకల్య జననం, రోగాలు, వ్యాపారాలు సరిగా జరగక పోవడం, పెట్టుబడిపై కనీస వడ్డీ కూడా గిట్టకపోవడం, మానసిక వ్యాకులత, భాగస్థుల సమస్యలు, వ్యవహారాలు, భయంకరమైన రోగాలు, క్యాన్సరు, ఎయిడ్స్, పక్షవాతం, గుండె పోటు, రక్తహీనత, భయం భయంగా ఉండడం, అవమానాలు, బికారి కావడం, సన్యాసం పుచ్చుకోవడం, పిచ్చి పట్టడం, కాని పనుల కోసం పోరాడటం, చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించడం, తప్పుడు పనులు చేయడం, దొరికి పోవడం, వ్యభిచరించడం, ఇతర స్త్రీలపై విపరీతమైన కామ ప్రకోపాలు, ఇంటి ఇల్లాలిపై విసుగు - కోపం, అసహ్యం, కుటుంబ సభ్యుల మధ్యలో ఒకరిపై ఒకరు కీడు చేసుకోవాలని తలచడం, దాడులు చేసుకోవడం, చంపుకోవడాలు, హత్య కావింప బడటం, హత్యలు చేయడం. దొంగతనాలు, అగ్ని ప్రమాదాలు, అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాలు, చర్మ వ్యాధులు, ఉద్యోగం లభించకపోవడం, విదేశాలకు వెళ్ళాలన్నా వెళ్ళలేక పోవడం.

ఆడపిల్లల విషయంలో :- ఇతరులను ప్రేమించడం, లేచిపోవడం, పెళ్ళి అయిన తరువాత పూర్వ ప్రేమికునితో కులకడం, పుట్టింటికి చేరుకోవడం, పుట్టింటి వారికి బరువు కావడం, మెట్టినింట కష్టాలు ఎదుర్కొని, భర్త బలవంతంచే పుట్టినింటివారిని పీడించడం. పై దోషాలన్నింటినీ వాస్తురీత్యా సవరించుకోవచ్చు. నమ్మండి నమ్మకపొండి, ఇలాంటివి ప్రపంచంలో జరుగుతాయా అనే సంఘటనలు కూడా నా అనుభవములో చూడటమైనది. అక్షర రూపంగా వాటిని వ్రాయలేను. అసహ్య కరమైన సంఘటనలను వ్రాయడం మంచిది కాదనే ఉద్దేశ్యంతో అక్షర రూపం చేయలేదు. ప్రజలకు ఓ ముఖ్య గమనిక : వాస్తు పనిచేస్తుందా లేదా అనే విషయం ప్రక్కన పెట్టి ఏ నిర్మాణమునైనా వాస్తురీత్యా నిర్మించుకొండి. తద్వారా అందరూ ఆనందంగా ఉండాలని నా హృదయపూర్వక అభిమతము. ఈ సంవత్సరము మనము వీధుల గురించి తెలుసుకుందాము.

**వీధులు:-** పరిసరవాస్తులో ఇది ఒక భాగమే. మన గృహము బయట వాడుకలో ఉన్న నడకను, రోడ్డును, వీధి అంటాము. ఈ వీధులు కూడా మన గృహముపై ప్రభావమును చూపిస్తాయి. ఉదాహరణకు మనది తూర్పు వీధి గృహము అనుకుందాము. అనగా మన గృహమునకు తూర్పు భాగమున రోడ్డు దక్షిణము నుండి ఉత్త రానికి సాగుతుంటుంది. ఈ రోడ్డే దక్షిణ భాగములో పల్లముగా ఉండి ఉత్తరమునకు సాగే కొద్దీ మిర్రు లేదా ఎత్తు అయినచో ఆ రోడ్డు ఫలితములు మనకు అందక పైగా అశుభ ఫలితములను మన గృహమునకు ఇస్తాయి.

ఒకవేళ వీధి దక్షిణమునందు మిర్రు, ఎత్తుగా ఉండి ఉత్తరమునకు పోవు కొద్దీ పల్లమైనచో ఆ శుభఫలితములు మన గృహమునకు అందుతాయి. తద్వారా ధనవృద్ధి ఇతరత్రా అనుకూలమైన పరిణామములు ఉండును. వీధులు వేరు మరియు వీధి పోట్లు వేరు. శుభకరమైన వీధి చూపులతో అద్భుతమైన జీవనం లభిస్తుంది. అశుభ కరమైన వీధిపోట్లతో జీవితం భ్రష్టుపడుతుంది. శుభము కానీ అశుభము కానీయండి వీధిపోట్ల ప్రభావము గృహముపై చాలా ఎక్కువగా ఉంటుంది. అదే

వీధులైతే శుభాశుభముల ప్రభావము అంత ఎక్కువగా ఉండదు. కానీ చిన్న పాటి ప్రభావము గృహముపై చూపిస్తుంది.

మీ గృహము వాస్తురీత్యా ఉన్నచో బయటవీధి శుభము కానీ, అశుభము కానీ ప్రభావము కొద్దిగా ఉంటుంది. అదే మీ గృహము వాస్తురీత్యా నిర్మించు కోకపోయి నట్లయితే బయట వీధి ప్రభావం కాస్త ఎక్కువగా ఉంటుంది.

**తూర్పు వీధి :-** మన గృహమునకు బయట తూర్పు భాగమున వీధి ఉన్నచో ఆ వీధిని తూర్పు వీధి అంటారు. ఈ తూర్పు వీధి ఉత్తరము నుండి దక్షిణముగా లేదా దక్షిణము నుండి ఉత్తరముగా సాగుతుంది. మీరు ఎలా అనుకున్నా ఒక్కటే. అయితే వాస్తు శాస్త్రజ్ఞులు మాత్రము దక్షిణము నుండి ఉత్తరము పోతుందని అంటారు. దక్షిణము నుండి ఉత్తరము వైపుగా నడక శుభము కావున ఈ విధంగా అనడం పరిపాటి. అంతేగాని ప్రత్యేకించి దీనికి ఓ విధానము అంటూ లేదు. తరువాత అంతయూ ఈ విధంగానే వాడుక విధానమును పాటిద్దాము. ఉదాహరణకు క్రింది పటమును గమనించండి.




ఈ నమూన పటములో నడకను దక్షిణము నుండి ఉత్తరమునకు సాగుతున్నట్లుగా చూపడమైనది. ఒకవేళ వాస్తుపట్టు గల గృహము బయట వీధికి ఉత్తర భాగమున బాగా ఎత్తుగా, మిర్రుగా ఉండి దక్షిణమునకు బాగా పల్లముగా ఉన్నచో దక్షిణము పల్లము కాకూడదు కాబట్టి అశుభ ఫలితము గృహముపై కాస్త ప్రభావము చూపించును. తద్వారా సమయానికి రావలసిన సొమ్ము చేతికి అందకపోవడము, అలర్జీలు, చర్మ వ్యాధులు లాంటి చిన్నపాటి రోగాలతో బాధపడడం, స్పెక్యులేషన్ బిజినెస్ ద్వారా కాస్తైనా నష్టం జరగడం, మీరు చిన్న మొత్తాలు అప్పు ఇచ్చిన వారు ఐ.పి. పెట్టడం, చిన్నమొత్తాలకు ష్యూరిటీలు ఇవ్వడం, ష్యూరిటీ తీసుకున్నవారు జారుకోవడం తప్పదు కాబట్టి మీరు డబ్బు కట్టడం లాంటివి జరగడం, కాస్త మనశ్శాంతి కోల్పోవడం తదితరములు సంభవించును. ఏది జరిగిననూ చాలా చిన్నగానే జరుగును.

ఒకవేళ మీ తూర్పువీధి గృహమునకు తూర్పు వీధి దక్షిణ భాగము ఎత్తుగా ఉండి ఉత్తరమునకు సాగుకొద్దీ పల్లమైనచో మంచి శుభ పరిణామములు మీకు లభించును. ఆరోగ్యము బాగుండడం. ఇచ్చిన సొమ్ము అంతయూ త్వరగా వసూలు కావడం, చిన్న పాటిగా సైడ్ బిజినెస్ ఏర్పడడం, రాదు అనుకున్న సొమ్ము చేతికి దక్కడం అలర్జీలు, చర్మ వ్యాధులు, ఇతరత్రా చిన్నపాటి రోగాలు మాయమవడం, మనము చెప్పుతున్న మాటు ఇతరులు శ్రద్ధగా వినడము, సమయానికి పనివారు రావడం ఆనందకరమైన జీవనం తదితరములు.

**దక్షిణ వీధి :-** మన గృహమునకు దక్షిణ వైపున వీధి ఉన్నచో ఆ గృహమును దక్షిణ వీధి గృహము అంటారు. మరియు ఆ వీధిని దక్షిణ వీధి అంటారు. సాధారణ భాషలో దక్షిణ వీధిని పశ్చిమమునుండి తూర్పుకు సాగుతుంది అని అంటారు. కొందరు నైఋతి నుండి ఆగ్నేయమునకు సాగుతుంది అంటారు. సరైన పద్ధతి మాత్రము పశ్చిమము నుండి తూర్పుకు అనాలి. ఎందుకంటే మన ఎదురింటి వాళ్ళకు ఇదే వీధి ఉత్తర వీధి అవుతుంది కదా. అప్పుడు వారికి నైఋతి నుండి ఆగ్నేయమునకు సాగుతుంది అనడానికి వీలులేదు. వాయువ్యము నుండి ఈశాన్యమునకు సాగుతుంది అని అనుకోవాల్సి వస్తుంది.

మన గృహమునకు ఎదురుగా గల దక్షిణవీధి నైఋతి ప్రాంతము బాగా ఎత్తుగా, మిర్రుగా ఉండి తూర్పుకు సాగేకొద్దీ అనగా మన గృహమునకు ఆగ్నేయము దిక్కుగా సాగుకొద్దీ పల్లమైనచో భద్రత గల జీవనము, మాట, పలుకుబడి, ధనవృద్ధి, ఆయుష్షు, ఆరోగ్యము, కులాసా జీవనము, మనశ్శాంతి తదితరములు.

ఇదే వీధి నైఋతి భాగములో పల్లమై ఆగ్నేయ భాగములో ఎత్తుగా ఉన్నచో భయం భయంగా ఉండడం, నోటనుండి మాట సరిగా రాకపోవడం, ప్రతి ఒక పనికీ భయపడడం, ఎప్పుడు ఏమౌతుందో అనే టెన్షన్, అనారోగ్యము, అసరా లేకుండా పోవడం, పనుల ఆటంకం, డాక్టర్ల దగ్గరకు పదే పదే వెళ్ళడం జరుగును. ఒక్కొక్కసారి గృహములో వాస్తు సరిగా లేనప్పుడు మరియు ఇతర వాస్తు దోషాలు కలిసినప్పుడు మరణాలు కూడా సంభవించే ప్రమాదము వుంది. లేదా పక్షవాతము లాంటి బలమైన రోగాల పాలు పడవలసి వుంటుంది.

**పశ్చిమ వీధి:-** మన గృహమునకు పశ్చిమ వైపున వీధి ఉన్నచో దానిని పశ్చిమ వీధి అంటారు. ఈ వీధి దక్షిణము నుండి ఉత్తరమునకు సాగుతూ ఉంటుంది. ఇదే వీధిలో నైఋతి భాగము ఎత్తుగా ఉండి ఉత్తరమునకు వెళ్ళు కొద్దీ పల్లమైనచో గృహస్థులకు భద్రత కలిగిన జీవనము, ప్రతిష్ఠ, ధన నిల్వ, ఆరోగ్యము, బంధువులలో, స్నేహితులలో, సమాజములో గౌరవము ఉన్నతమైన ఆలోచనలు వాటిని అమలు జరపడానికి ప్రయత్నములు, ప్రయత్న విజయము తదితరములు. నైఋతి నుండి ఉత్తరమునకు పల్లము అనునది గృహము యందలి ప్రహరీగోడ భూమి మట్టము కన్ననూ పల్లము కారాదు. ఈ భూమి మట్టము కన్ననూ ప్రహరీ బయట వాయవ్య భాగమునందు పల్లమైనచో దోషపరిహారంగా మన గృహముయందలి ప్రహరీలో పశ్చిమ భాగమును ఎత్తు చేసుకోవడం చాలా మంచిది. కొందరు ఒక ప్రశ్న వేస్తుంటారు. పశ్చిమ ముఖద్వారము గల గృహము యోగించదు. దీనివల్ల గృహస్థులు అనేక బాధలకు గురౌతుంటారు అని... నా సమాధానంగా వీరికో విషయం చెబుతాను. ఒకవేళ నిజంగా పశ్చిమ గృహము యోగించకపోతే భారతదేశంలో పాతిక శాతం గృహములను కొట్టివేయ వలసి వస్తుంది. వీరి ప్రశ్నకు అర్థం లేదు. జరుగుతున్న యదార్థం ఏమంటే పశ్చిమ ముఖద్వార గృహమునకు పశ్చిమ భాగములో ప్రహరీ వుండి తూర్పున ఖాళీ లేకపోవడం వల్ల ఉత్తమ ఫలితాలు రావు. ఇటువంటివి కారణాలు. అవి గమనింపక కొందరు ఏదేదో తెలుపుతూ గృహస్థులను భయభ్రాంతులకు గురి చేస్తుంటారు. ఇటువంటి వారి విషయంలో ఆదుర్దా పడవలసి అవసరం లేదు. నైఋతి పల్లమై ఉత్తరమునకు సాగుతూ ఎత్తుగా ఉన్నచో పై చెప్పుకున్న వాటికి వ్యతిరేకముగా జరుగును. పైగా మరణభయం, రోగాలు, దరిద్రము తదితరములు.

**ఉత్తర వీధి :-** మన గృహమునకు ఉత్తర వైపున వీధి ఉన్నచో దానిని ఉత్తర వీధి అంటాము. ఈ వీధి పడమర నుండి తూర్పుకు సాగుతూ ఉంటుంది. వాయువ్య భాగములో ఎత్తుగా ఉండి ఈశాన్యమునకు వెళ్ళు కొద్దీ పల్లముగా ఉన్నచో ధనవృద్ధి, నిలకడ కలిగిన జీవనము, అన్నింటా అభివృద్ధి, రెండవ వ్యాపార ప్రయత్నములు, ధనము కొరకు ఇతరులు మోసగించాలని ప్రయత్నించినా వారి ప్రయత్నాలు ఫలించక పోవడం, ఆరోగ్యము, మనశ్శాంతి, భోగభాగ్యాలు, సుఖ సంతోషాలు.

వాయువ్యము పల్లమై తూర్పుకు పోవు కొద్దీ ఈశాన్యము మిర్రుగా ఉన్నచో పై చెప్పుకున్న వాటికి వ్యతిరేకము జరుగుతూ దరిద్రము, వ్యాపార నష్టము, ధననష్టము, మానసిక క్షోభ, వ్యధ, బాధ, అశాంతి, అసంతృప్తికర జీవనము వుండును.

## గృహము కొనువారికి :-

మీకు అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త అందుబాటులో లేకపోతే కనీసం ఈ క్రింది విషయాలను పాటించడం వలన మంచి జరుగుతుందని, జరగాలని భావిస్తూ

1. కొను స్థలమునకు ఈశాన్యము కోత పడరాదు.
2. దక్షిణ, నైఋతి, పశ్చిమముల యందు కాలువలు, సరస్సులు, గుంతలున్న స్థలములను కొనరాదు.
3. తూర్పు మరియు ఉత్తరములు కోత పడిన స్థలములు మంచివి కాదు.
4. తూర్పు ఆగ్నేయము పెరిగిన స్థలము అశుభకరము.
5. దక్షిణ, పశ్చిమ, నైఋతిలు పెరిగిన స్థలము దరిద్రము.
6. తూర్పు, ఉత్తర, ఈశాన్యములు ఎత్తుగా ఉండి (మెరక) దక్షిణ, పశ్చిమ, నైఋతిలకు వెళ్ళు కొద్దీ పల్లమైనచో అవి చండాల స్థలములు.
7. ఉత్తర వాయువ్యము పెరిగిన స్థలము దోష పూరితము.
8. తూర్పు ఆగ్నేయ, దక్షిణ నైఋతి, పశ్చిమ నైఋతి, ఉత్తర వాయువ్య వీధి పోట్లు ఉన్న స్థలములను కొనరాదు.
9. సాధ్యమైనంత వరకు ఆగ్నేయ బ్లాక్ స్థలమును కొనకపోవడమే చాలా మంచిది.
10. తూర్పు, ఈశాన్య, ఉత్తరముల యందు బహుళ అంతస్థులు యుండి, దక్షిణ, పశ్చిమ, నైఋతిల యందు ఆటస్థలములు, మైదానములు ఉన్న స్థలములను కొనరాదు.

## స్థలము, ఇల్లు కొన్న తరువాత :

1. ముందుగా స్థలశుద్ధి గావించవలెను.
2. ఈశాన్యములో గుంతలున్నచో వాటిని పూడ్చరాదు.
3. ఈశాన్యములో బావి ఉన్నచో అదృష్టవంతులే. శుభకరము.శ్రేష్ఠము.
4. ఈశాన్యములో మెట్లు ఉన్నచో వెంటనే కొట్టి వేయండి.

5. ఈశాన్యములో మూత గదులు ఉంటే ఒక్క క్షణం ఆలస్యం చేయక కొట్టివేయండి.
6. ఈశాన్యమును పల్లము చేసుకోండి.
7. ఈశాన్యములో బోరు వేసుకోవడం చాలా మంచిది.
8. కొళాయి (నల్లా) గుంతను ఈశాన్యములో ఉంచుకోవడం శ్రేష్ఠం.
9. ఈశాన్యములో నడక వచ్చు లాగున గేటును ఏర్పాటు చేసుకోండి.
10. గృహమునకు ఈశాన్యములో ద్వారములు ఉంచుకోండి.
11. గృహము యందు ప్రతి గదికి ఉచ్ఛస్థానములో ద్వారములు ఏర్పాటు చేసుకోండి.
12. ముఖ్య ద్వారమునకు ప్రహరీ గేటు దిమ్మె పోటు తగలకుండా జాగ్రత్త పడండి.
13. గృహముయందు కూడా ఈశాన్యం గది పల్లము కావడం శుభం.
14. ఈశాన్యం గదిలో ఎక్కువ కిటికీలు ఉండులాగున చూసుకోవాలి.
15. ఈశాన్యం గదికి ఎన్ని వాకిళ్ళున్నా తప్పులేదు.
16. శ్రీ పదమని ఈశన్యం గదికి నాలుగు వాకిళ్ళు ఉంచి గృహములో వాస్తు దోషాలుంటే శుభము జరుగదు.
17. తూర్పు ఈశాన్యము, ఉత్తర ఈశాన్య ద్వారములను మూతలు వేయక, నడక ఎక్కువ ఉండులాగున జాగ్రత్తలు తీసుకోవాలి.
18. తూర్పు భాగంలో ఎక్కువ ఖాళీ స్థలము ఉంచుకోవడం చేయాలి.
19. తూర్పు పల్లం కావడం శ్రేష్ఠం.
20. తూర్పు స్థలంలో బావి ఉండడం కీడు కాదు. శుభకరము.
21. గృహము బయట తూర్పు స్థలములో మెట్లు ఇంటికి పోటు వచ్చులాగున ఏర్పాటు చేసుకోరాదు.
22. ఆగ్నేయము పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆగ్నేయ ద్వారములను వెంటనే తొలగించి గోడ కట్టుకోవాలి.
23. తూర్పు ఆగ్నేయ ద్వారము కూడా తొలగించుకొని గోడ పూరించాలి.
24. ఆగ్నేయములో ద్వారమును తొలగించుకోవచ్చు. కానీ కిటికీలు ఉండడం దోషం కాదు. ఆగ్నేయ మూల మూతపడరాదు.
25. దక్షిణ ఆగ్నేయములో ద్వారముండడం ఏమాత్రము తప్పు కాదు. అయితే పశ్చిమ వాయువ్యములో, దక్షిణ ఆగ్నేయములో రెండు ద్వారములు ఉండడం మంచిది కాదు. ఇలా ఉంటే ఏదో ఒక ద్వారమును మాత్రమే వాడుకోవాలి.
26. దక్షిణమున గుంతలను వెంటనే పూడ్చివేయాలి.
27. దక్షిణ స్థలమును ఇంటి ఫ్లోరింగ్‌కన్నా ఎత్తుగా ఉండటం శుభం.
28. దక్షిణ ప్రహరీ బలంగా, ఉత్తర ప్రహరీకన్నా ఎత్తుగా ఉండాలి.
29. దక్షిణములో ఉన్న వృక్షములను కొట్టరాదు.
30. దక్షిణ భాగము ద్వారా వాడుక నీరు బయటకు వెళ్ళరాదు.
31. దక్షిణములో వాలు వరండాలు వేసుకోరాదు.
32. దక్షిణములో బలమైన రాతి అరుగులు నిర్మించడం చాలా మంచిది.
33. నైఋతిలో ఉపగృహము వేసుకోవడం ప్రశస్థము.
34. నైఋతిలో ఉన్న అరుగులను కొట్టరాదు.
35. నైఋతిలో ఉన్న వృక్షాలను ముట్టడం కూడా తప్పే. ఎటువంటి పరిస్థితుల లోను  కొట్టివేయరాదు.
36. నైఋతిలో గుంతలున్నచో తక్షణమే పూడ్చివేయండి.
37. నైఋతిలో ప్రహరీ దెబ్బతిని ఉంటే ఒక్క క్షణం ఆలస్యం చేయక పునర్నించుకోండి.
38. నైఋతి ద్వారా వాడక నీరు బయటకు వెళ్ళరాదు.
39. నైఋతి ప్రహరీ గోడకు గూళ్ళు ఉండరాదు.
40. పశ్చిమము పల్లముగా ఉండరాదు.
41. పశ్చిమ ప్రహరీ గోడకు ఆనుకొని నిరభ్యంతరముగా రాతి అరుగుల నిర్మాణము కావించవచ్చు.
42. పశ్చిమ ప్రహరీకి ఆనుకొని షెడ్ ఉన్న తప్పులేదు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

43. పశ్చిమము యందు ఎక్కువ ఖాళీ స్థలము ఉండరాదు.
44. పశ్చిమము ద్వారా వాడుకనీరు బయటకు వెళ్ళరాదు.
45. పశ్చిమములో మహావృక్షాలను పెంచుకోవడం శ్రేష్టము.
46. పశ్చిమములో ఫ్లోరింగ్, గృహము యందలి ఫ్లోరింగ్ కన్నా ఎత్తుగా ఉండడం అత్యంత శుభదాయకము.
47. పశ్చిమ ప్రహరీ గోడకు అత్యవసరమనుకుంటే తప్ప గూళ్ళు ఉంచరాదు.
48. గృహమునకు పశ్చిమ వాయువ్యమందు కిటికీ ఉండడం శ్రేష్ఠము.
49. వాయువ్యము మూల మూత గృహములు ఉండరాదు.
50. ఉత్తర వాయువ్యము పెరగడం మహా దోషము. ఉత్తర వాయువ్య నడక చండాలమైనది.
51. ఉత్తర వాయువ్యములో గుంతలు ఉండరాదు.
52. ఉత్తరము కోత పడరాదు.
53. ఉత్తర ద్వారము మంచిది.
54. ఉత్తరములో ఎక్కువ ఖాళీ స్థలము ఉండాలి.
55. ఉత్తరము పల్లమై ఉండాలి.
56. వాడుకనీరు ఉత్తరము ద్వారా నిరభ్యంతరముగా బయటకు వెళ్ళవచ్చు.
57. ఉత్తరములో లెట్రీన్ గుంతలు, ఇంకుడు గుంతలు, వేసుకోవచ్చు.
58. గోబర్ గ్యాస్ ప్లాంట్లు తగు మాత్రం జాగ్రత్తలు తీసుకొని నిరభ్యంతరంగా వేసుకోవచ్చు.
59. ఉత్తర ప్రహరీ గోడకు ఎన్ని గూళ్ళు ఉన్నా తొందర లేదు.
60. ఉత్తర ఈశాన్య నడకలు శుభప్రదము.

నమస్కారములతో ......

అన్ని విషయాలలో మీకు విజయం ప్రాప్తించాలని ఆశిస్తూ ...

మీ

**సురేష్ సిద్ధాంతి**

**సెల్ : 98481 14778**

**www.subhavaastu.com**